



# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 117 మంగళవారం 29-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## నేను సీఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదవులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు

### అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం



**హైదరాబాద్,ఏప్రిల్28:** తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. 'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు.

## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సీఎం రేవంత్



**హైదరాబాద్ ,ఏప్రిల్28:** హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్త,ఉపలోకాయుక్తల ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

**హైదరాబాద్,ఏప్రిల్28:** హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి, ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త, ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## "గత రిజిష్టార్ హెచ్ రవి అక్రమ ఆస్తులు 800కోట్లు"
## చిట్టా పై ఏసీబీ ఎంక్వైరీ చేయాలి

- సుమారు 3000 ఎకరాల ప్రభుత్వ భూమి బై నెంబర్లతో ఫేక్ రిజిస్ట్రేషన్ల సృష్టికర్త హెచ్ రావి,
- 10,000 కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను మాజీ ఎమ్మెల్యే బినామీలు అనుంగు సహచరుల పేర్లపై బై నంబర్స్ తో ఫేక్ డాక్యుమెంట్ల తయారు
- అవినీతి అక్రమ ఆస్తుల తో విశాఖపట్నం అమరావతి హైదరాబాద్ మహబూబాబాద్ ఖమ్మం ఏరియాల్లో భూములుకొని రియల్ ఎస్టేట్ దందాకు తెర లేపినట్లు ఆరోపణలు
- హైదరాబాద్ ఏసిపి జాయింట్ డైరెక్టర్ ద్వారా ఎంక్వయిరీ చేపించాలి
- మహబూబాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్. జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ మట్టూరి నాగేశ్వరరావు

**గత రిజిష్టార్ హెచ్ రవి అంతులేని సుమారు 800వందల అక్రమ ఆస్తులపై హైదరాబాద్ ఏసిబి జాయింట్ డైరెక్టర్ ద్వారా ఎంక్వయిరీ చేపించి అవినీతిని బట్ట బయలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా వాణి లో మహబూబాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ సీనియర్ జర్నలిస్టు మట్టూరి నాగేశ్వరరావు దరఖాస్తు చేశారు దరఖాస్తు ద్వారా హెచ్ రవి అనే గత రిజిస్టార్ పై మట్టూరి నాగేశ్వర్ రావు అనేక ఆసక్తికరమైన ఆరోపణలు చేశారు"**



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 28:** ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. హెచ్ రవి అనబడే గత రిజిస్టార్ అక్రమ ఆస్తులు సుమారు 800 కోట్లు, అవినీతి లంచాలతో సంపాదించి బినామీ పేర్లపై భూములు, విల్లాలు రియల్ ఎస్టేట్ దాందాలు చేస్తున్నాడు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నాడు. మహబూబాబాద్ జిల్లాకు 2009 లో మొదటి ఉద్యోగం రిజిస్టారుగా వచ్చి 2021 వరకు లాంగ్ స్టాండింగ్ గా ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం చుట్టూ మరియు నియోజకవర్గంలోని 551,287 సుమారు 3000 ఎకరాల ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు బఫర్ జోన్లు ఎఫ్టిఎల్ భూములన్నింటికీ బై సర్వే నెంబర్లు వేసి మాజీ శాసనసభ్యుడి బినామీలు, అనుంగు సహచరుల పేర్లపై ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించాడు, ఆ భూముల విలువ సుమారు పదివేల కోట్లు ఉంటుంది. రిజిస్ట్రేషన్ శాఖను గుప్పిట్లో పెట్టుకుని ప్రభుత్వ భూములకు బై నెంబర్లు వేసి ప్రభుత్వ భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేశాడని ఆరోపించారు, వచ్చిన అవినీతి సొమ్ముతో మహబూబాబాద్ హైదరాబాద్ ఖమ్మం విశాఖపట్నం అమరావతి ఏరియాలలో భూములు కొన్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. కనుక హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ద్వారా ఎంక్వయిరీ చేపించి అవినీతి సొమ్మును బట్టబయలు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ కోరుతున్నది కంప్లైంట్ చేశారుద

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

- కాశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు - మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ



**శ్రీనగర్,ఏప్రిల్28:** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

## పహల్గాంపై నోరెత్తవద్దు

### కాంగ్రెస్ నేతలకు అధిష్ఠానం హెచ్చరిక



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** కాంగ్రెస్ అధిష్ఠానం ఎట్టకేలకు కళ్లు తెరచింది. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాద దాడి అంశంపై నోరెత్తవద్దని, వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. ఉగ్రవాద దాడి, సింధు జలాల ఒప్పందం సస్పెన్షన్‌పై తమ నేతలు కొందరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతుండడం.. 26 మంది పర్యాటకులను హత్య చేస్తే తేలిగ్గా తీసుకోవడం.. వారిని చంపేముందు ఉగ్రవాదులు మతం అడగలేదనడం.. తమ వారి హత్యలను కళ్లారా చూసిన బాధితులే మతి చలించి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించడం.. దీనిపై బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడంతో రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కొందరు పార్టీ నేతలు కేంద్రానికి, యుద్ధానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. వీరి వ్యాఖ్యలను పాక్, ఆ దేశ మీడియా తమకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నాయి.

ఈ నేపథ్యంలో నేతలెవరూ బహిరంగంగా ఎలాంటి వ్యతిరేక ప్రకటనలు చేయొద్దని రాహుల్, ఖర్గే ఆదేశించారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోమవారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఉగ్రదాడిపై వర్కింగ్ కమిటీ తీర్మానం, ఖర్గే, రాహుల్, అధీకృత ఏఐసీసీ ఆఫీసు బేరర్లు వ్యక్తంచేసే అభిప్రాయాలను మాత్రమే పార్టీ వైఖరిగా పరిగణించాలని కోరారు.

## గిరిజన కళలపై వేసవి శిబిరం ప్రారంభం

### కళలపై అవగాహన పెంచుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్28:** హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థలో గిరిజన కళలపై పాఠశాల విద్యార్థుల కోసం వేసవి శిబిరం ప్రారంభమైంది. మే 7వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని గిరిజన గురుకుల సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి ప్రారంభించారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ... ఈ వేసవి కాలంలో ఇంట్లో ఉంటూ సెల్ ఫోన్లు వాడుతూ ఉండడం వల్ల ఆరోగ్యం, మనసు రెండూ చెడిపోతాయని, కాబట్టి హైదరాబాద్ ప్రాంతవాసులకు కూడ అందుబాటులోకి వచ్చిన ఈ గిరిజన కళా వేసవి శిబిరాన్ని అరుదైన అవకాశంగా తీసుకొని గిరిజన కళలు, సంస్కృతిపై అవగాహన, సాధికారత పెంచుకోవాలని హితవు పలికారు. ఇలా తొలిసారి గిరిజన కళలపై హైదరాబాద్ లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు-చేస్తున్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే గిరిజన కళలను అభివృద్ధిపరుచుకున్నామన్నారు. గిరిజన సహకార సంస్థ జనరల్ మేనేజర్ సీతారామ్ సంస్థ మార్కెట్లోకి తెచ్చిన గిరిజన ఆహారం ప్రత్యేక విలువల గురించి చెప్పి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందజేశారు. గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల రానున్న ఎనిమిది రోజులలో విద్యార్థులు ఏయే కళలను నేర్చుకోనున్నారో వివరించారు. తెలంగాణ గిరిజన సంస్కృతి, కళల ప్రాధాన్యం, వాటిని ఎలా నేర్చుకోవాలో వివరిస్తూ గిరిజన మ్యూజియం క్యురేటర్ డా. ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడారు.

# రాష్ట్రంలో రైతులు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్‌లో**

**నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

హనుమకొండ : రాష్ట్రంలో రైతులు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ శివారులో 33/11 కె వి నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ల సమక్షంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేసిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మెరుగైన విద్యుత్ సేవలను అందించాలనే ఉద్దేశంతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ. 2.14 కోట్ల వ్యయం తో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నివాసాలకు, వ్యవసాయానికి అందించే విద్యుత్ సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేవన్నారు. అప్రకటిత విద్యుత్తు కోతలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో ఏవైన పనులు ఉన్నట్లయితే దాని పరిధిలో కొంతసేపు మాత్రమే విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఎక్కడైనా అవసరాలు ఉన్నప్పుడు సమయం తీసుకుని పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపడతారని తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరాకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. 14 నెలలుగా అనేక ఇబ్బందికరమైన పరిస్థిథులు ఉన్నప్పటికీ నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ సేవలను అందిస్తుండగా రాజకీయంగా విమర్శలు చేస్తున్నారని, అది సరైనది కాదన్నారు. విద్యుత్ ఉప కేంద్రానికి భూములు ఇచ్చిన రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు సమయంలో తాలు పేరుతో కటింగ్ పెట్టే వారిని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా అది కూడా చాలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ గట్ల నర్సింగాపూర్ లో విద్యుత్ ఉపకేంద్రం రావడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సేవలు అందుతాయన్నారు. గట్ల నర్సింగాపూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించేందుకు వస్తానని అన్నారు. ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యుత్ అంతరాయం ఉండదన్నారు. అన్ని విద్యుత్ కేంద్రాలను ఆటోమేషన్ చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన కరెంటును ఇవ్వడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. లాస్ట్ విద్యుత్తు సరఫరా లో మెరుగైన సేవలను అందిస్తు న్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉప కేంద్రానికి భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రానికి భూములు ఇచ్చిన రైతులతో పాటు విద్యుత్ శాఖ అధికారులకు రైతులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, విద్యుత్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కు

## రైతుల భూ హక్కులను కాపాడేందుకే భూభారతి చట్టం



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని శ్రీ ఫంక్షన్ హాలులో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు హనుమకొండ: రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కు అని, రైతుల హక్కులను కాపాడేందుకే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా మార్గదర్శకాలను హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన పలు భూ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ సమాధానమి చ్చారు.

**భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

మాట్లాడుతూ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కుగా భావిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ నివారించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన వంగర వాసి, పూర్వ ప్రధాని పీ వీ నరసింహారావు హయాంలో భూ సంస్కరణాలు తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ హయాంలో పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం భూముల విలువలు పెరిగిన తర్వాత భూ సమస్యలు ఎక్కువయ్యాయని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనేక కారణాల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆధార్ కార్డు మాదిరిగానే భూదార్ కార్డును తీసుకు వస్తున్నట్లు తెలిపారు. భూమికి సంబంధించి స్పష్టమైన, ఎలాంటి విభేదాలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయన్నారు.

రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఉన్న 500 పైచిలుకు మండలాల్లో భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం రైతుల చుట్టం అని పేర్కొన్నారు. రైతులు ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కులు, గౌరవాన్ని బాధ్యతగా పొందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలోని మార్గదర్శకాలను తెలియజేసేందుకే అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా చుట్టుపక్కల రైతులకు నోటీసులు ఇచ్చి మోకాపై ఎంత విస్తీర్ణం ఉందో దాన్ని సర్వే చేస్తారని పేర్కొన్నారు. తప్పుగా ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను క్యాన్సిల్ చేస్తామన్నారు. మ్యుటేషన్, విరాసత్ భూములకు సంబంధించి ఏర్పడిన ఇబ్బందులు కూడా ఈ చట్టం ద్వారా త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. సాదా బైనామాకు వచ్చిన దరఖాస్తులను ఆర్డీవో స్థాయిలో విచారణ జరిపించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భూభారత్ చట్టంలోని మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ద్వారా రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలపై అర్జీలను అధికారులు స్వీకరించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారిణి పద్మ, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు..

# భూ భారతి దేశానికే రోల్ మోడల్

## భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దటమే లక్ష్యం



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండలం లోని మంగపూర్ గ్రామం లోని ప్రైవేటు ఫంక్షనల్లో భూభారతి అవగాహన సదస్సుకు , అటవీ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలసి పాల్గొన్నారు. దేశంలో తీవ్రవాదుల దాడికి నిరసనగా రెండు నిముషాల సమయం మౌనం పాటించారు. జ్యోతి ప్రజ్వలన చేసి భూ భారతి చట్టం అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించలన్నారు. తీవ్ర వాదుల దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. దేశంలో తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వనికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఎంపీ రఘు నందన్ రావుకు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు – భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కరనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది,వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం ,గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారన్నీ కూడా పొందుపరిచారని,రికార్డులో తప్పుల సవరణకు ,హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు కూడా అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించి, భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. దేశంలో 5 కోట్ల కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిలో 3 కోట్ల వరకు భూ సంబంధిత కేసులే ఉన్నాయన్నారు. భూ రికార్డులు డిజిటల్ గా మార్చాలని ,భూ భూధార్ లాంటివి గతంలో కేంద్ర ప్రభుత్వ%శీ% నిర్ణయించిన కూడా అప్పటి ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు. గ్రామాల్లో ఉన్న గ్రామ కంఠం,అభది భూముల సర్వే జరగాలన్నారు. టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూభూ భారతి చట్టం ఎంతో అనుభవజ్ఞులతో తయారు చేశారని, ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, గతంలో పేద రైతులను న్యాయస్థానాల చుట్టూ తింపారని అని అన్నారు. ప్రజా పాలన అనంతరం రైతు సంక్షేమ కార్యక్రమాలు అనేకం జరిగాయన్నారు. రుణమాఫీ ,ఉచిత విద్యుత్ ,ఫ్రీ బస్ , 500 కే గ్యాస్ సిలిండర్, సన్నాళ్లకు బోనస్ ఇలాంటివి అమలు చేశారన్నారు. యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూరైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు .అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి,ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , తాసిల్దార్ పర్వీన్ షేక్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో నాణ్యత పరిశుభ్రతను పాటించాలి

**ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

హనుమకొండ: ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రతను పాటించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ( డిఆర్డిఓ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ లోని ఆహార పదార్థాలను పరిశీలించారు. క్యాంటీన్ నిర్వహకులతో మంత్రి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుచేసిన ప్రదేశం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం కాబట్టి మంచి ఆహారంతో పాటు పరిశుభ్రతను పాటిస్తూ ప్రత్యేకతను చాటాలన్నారు. అనంతరం ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారులు, ఆర్టీసీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

దామర నుండి కొత్తపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 347.00 లక్షలు కట్ట కాలువ దగ్గర కల్వర్టు నిర్మాణానికి 52.00 లక్షలతో శంకుస్థాపన 87:00 లక్షలతో %ఓజూష్ట్రం% దామర నుండి జడ్పి రోడ్డు బైపాస్ వరకు సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖు స్థాపన ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో 27:00 లక్షలతో చింతలపల్లి నుండి ఇంద్రనగర్ వెళ్లే దారి కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన22:00 లక్షలతో చింతలపల్లి నుండి మేడిపల్లి వెళ్లేదారిలో కలవట నిర్మాణానికి శంకుస్థాపనఎల్కతుర్తి మండలం లో దామర నుండి కొత్తపల్లి వరకు దాదాపు 3.5 కిలోమీటర్ల మేర బిటి రోడ్డు కొరకు చాలా కాలంగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారువారి ఆకాంక్షలకు అనుగుణంగా 3.89 కోట్లతో కల్వర్టు నిర్మాణంతో సహా శంకు స్థాపన చేసుకున్నాం.కాంట్రాక్టర్ తర్వాగ నిర్మాణం పూర్తి చేయాలి ఇది ఎల్కతుర్తి కి, కరీంనగర్ హన్మకొండ వెళ్ళడానికి ఉపయోగపడుతుందిదామర కొత్తపల్లి రోడ్డు త్వరగా పూర్తవుతుంది ఇక్కడ అనేక దేవాలయాలు ఉన్నాయి. గతంలో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చాం దానిని పూర్తి చేస్తాంఈ గ్రామంలో నీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఫండ్ నుండి 20 లక్షలు ఇచ్చాం..వెంటనే ఎక్కడ సమస్యలు లేకుండా చూసుకోవాలి.అన్ని గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం మా పార్టీ నాయకత్వం తో కలిసి పని చేస్తున్నాం..ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

## సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, పిడి హౌసింగ్ గణపతిలు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి లో శాఖల వారీగా 136 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబంధించిన 45 దరకాస్తులు స్వీకరించి, ఆయా దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేశానికి రోల్ మోడల్‌గా భూభారతి చట్టం

**భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

హనుమకొండ: రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తమ తమ భూ సమస్యలకు సంబంధించి ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురాగా వాటికి భూభారతి చట్టం ద్వారా ఉన్న పరిష్కారం మార్గాలను ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్ తెలియజేశారు. రైతులు ఈ చట్టానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. పలువురు రైతులు ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న ఇబ్బందులు, భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా లభించనున్న పరిష్కారం గురించి సభా వేదిక వద్ద మంత్రుల సమక్షంలో వివరించారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30వ తేదీ నాటికి అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేస్తుం దన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. భూభారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం..విశ్వాసమని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించి హక్కులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సన్న ధాన్యానికి బోనస్ డబ్బులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టు ను ప్రారంభించగా గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టులు పూర్తి చేస్తుందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, రైతన్నలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేద ప్రజల ఇళ్లల్లో సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి విచారణ జరిపించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సబ్సిడీ రూ. 2.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**

హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన హన్మకొండ, వరంగల్ జిల్లాల పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూకార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. నాయకులైనా, కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో, కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా, నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ గార్డెన్లో భూభారతిపై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 28**



దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం గురించి దంతాలపల్లి బాలాజీ గార్డెన్లో సదస్సు ఏర్పాటు చేయనైనదని తెలిపారు ముఖ్యఅతిథిగా రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారు.. డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు గ్రామ నాయకులు,రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలి ఏళ్ల తరబడి ధరణి చట్టంతో భూ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారి సమక్షంలో భూభారతి కొత్త చట్టాన్ని తీసుకొచ్చి ఉపశమనం కలిగిస్తోంది. జూన్ రెండు నుంచి అమలు కానున్న ఈ చట్టానికి సంబంధించి రైతుల సమస్యలు భూ సమస్యల పరిష్కారం, లావణ్య పట్టాల పరిష్కారం, సాదా బైనమాల పరిష్కారం, ఆర్ ఓ ఆర్ చట్టానికి సంబంధించి పూర్తి అవగాహన సదస్సును దంతాలపల్లి పట్టణ కేంద్రంలో తేదీ 29.04.2025 మంగళవారం కలదు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉన్న పూర్తి సమస్యలను వారికి ఉన్న అనుమానాలను అధికారుల ద్వారా కొత్త చట్టం గురించి నివృత్తి చేసి సమస్యలు పరిష్కరించబడును. కావున దంతాలపల్లి మండలంలోని యావత్ రైతాంగం బాలాజీ గార్డెన్ లో ఉదయం 11:00 గంటల సమయంలో సకాలంలో హాజరు కాగలరు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ప్రియతమ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, యావత్ రైతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## యరగర్ల పిచ్చయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు లి



**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 28.**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు గారి తండ్రిగారైన యరగర్ల పిచ్చయ్య గారు శనివారం సాయంత్రం వారి నివాసం వివి పాలెం లో అనారోగ్యంతో చనిపోయారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు పిచ్చయ్య గారి భౌతిక దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుమారులు హనుమంతరావు నాగరాజు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మనకు జన్మనిచ్చి, తమ జీవితాన్ని ధారపోసి మనలను ఉన్నత స్థితికి చేర్చిన కన్న తండ్రి మరణం తన సంతానానికి ఎంతో వేదన మిగిలిస్తుందని మల్లి బాబు యాదవ్ పిచ్చయ్య గారి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,తోట రామారావు, వాగదాని కోటేశ్వరరావు, శెట్టి రంగారావు, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య పంకు మురళి, పంకు కిషోర్,పంకు అప్పారావు, పంకు నరసింహారావు,పరిటాల భద్రయ్య,వీరబాబు, పల్లపు భద్రం,లింగయ్య, తదితర యాదవ సంఘం ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# సభకు వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 28**




దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.60 సంవత్సరాల తెలంగాణ కలను సహకారం చేసింది కే సీ ఆర్ దేశంలోనే తెలంగాణ ను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపింది కే సీ ఆర్ లక్షలాదిగా వచ్చిన ప్రజలు... సభను విజయవంతం చేసిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు..25 సంవత్సరాల బీ ఆర్ ఎస్ పార్టీని కే సీ ఆర్ ను మూడు భాగాలుగా చూడవచ్చు ఒకటి 14 ఏండ్ల పాటు తెలంగాణ అంతా తిరిగారు ఆణువణువూ క్షుణ్ణంగా తెలుసు కున్న వ్యక్తి రెండు 10 ఏండ్ల పాలనలో తెలంగాణ ను అన్ని రంగాల్లో దేశాన్ని అగ్రభాగాన నిలపడం జరిగిందిమూడు ఇప్పుడు 16 నెలలో ప్రజల తరపున ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం కే సీ ఆర్ గారికి ప్రజల కష్టసుఖాలు తెలిసిన కాబట్టే ఆడపిల్లలకు పెళ్లి బాధ్యత ఎంత ముఖ్యమో తెలుసు కనుక కల్యాణ లక్ష్మి పథకం సభ కు ప్రజలు సైకిల్ పై ఎడ్ల బండ్ల పై పాదయాత్ర గా, ఆటోలలో వచ్చి విజయవంతం చేశారు మీడియా మిత్రులు కూడా అన్ని రకాల ప్రసార మధ్యమాలలో విజయవంతంగా ప్రచారం చేశారు.... అందరికి కృతజ్ఞతలు మేనిఫెస్టో లో పెట్టని సంక్షేమ పథకాలు అమలు చేశాము ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర విజయవంతంగా పోషిస్తాము వరంగల్ జిల్లాలో ఈ సభ ను పెట్టడం.. అక్కడి రైతులు సభ కు సహకకరించిన 1200 ఎకరాలు ఇచ్చిన వారికీ ప్రత్యేక ధన్యవాదములు ఈ సభలో ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే మన్నించాలిమాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక సభలకు వేదికగా వరంగల్ నిలిచిందిసభ సక్సెస్ చేసిన అందరికి కృతజ్ఞతలు సభ ను విఫలం చేయాలనీ చూసిన రేవంత్ ప్రభుత్వానికి చెప్పపెట్టు గా విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు... సభ ను విజయవంతం అయ్యింది దీనికి దేవుని ఆశీస్సులు ఉన్నాయి నిన్న ఎన్నడూ కూడా డ్యూటీలు చేయని %=ూ% లు నిన్న రోడ్ల పై డ్యూటీ లు చేసి చెకింగ్ లు చేశారుస్కూల్ బస్సులకు ఫైన్ లు వేయటం వరంగల్ స్కూల్ యజమానులు స్వచ్ఛందంగా బస్సులు ఇస్తే వారికీ ఇబ్బందులు చేశారు ప్రజలను చెకింగ్ పేరుతో నడిపించారునా నియోజకవర్గం లో ఒక్క స్కూల్ యజమాని బస్సు ఇవ్వకుండా చేశారు అంటే ఎంత ఇబ్బంది పెట్టారో చూడండికాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలు సభ లు పెడతారు కానీ ఇలా చెడగొట్టే పని చేయటం కరెక్ట్ కాదుబీ ఆర్ ఎస్ పార్టీ ఏనాడూ ఎవరు సభ పెట్టుకున్న ఇబ్బంది పెట్టలేదు ఒక మాట చెప్పాలంటే పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారు 2000 మంది పోలీసులను ఇస్తా అని చెప్పి మోసం చేశారు 500 మంది పోలీసులను కూడా ఇవ్వలేదు వరంగల్ రోడ్డు వెంట మేము ట్రాఫిక్ డ్యూటీ చేశాము ఇప్పుడు మీరు చేసే డ్యూటీ అధికార పార్టీ కోసమేనా సాయంత్రం 5 గంటల వరకే ట్రాఫిక్ జాం అయ్యింది పోలీసులు మా ఫోన్ లు కూడా లిఫ్ట్ చేయలేదు సెట్ లో చేప్పమని అన్న కూడా స్పందన లేదుపోలీసులు ఎక్కడ కూడా డ్యూటీ చేయలేదు... సభ వద్దకు వచ్చే జనాలను కట్టడి చేశారు ఆపారు సభ వేదిక వద్ద ఇద్దరు మహిళా కానిస్టేబుల్ లు ఒక హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు 2000 మంది పోలీసులకు డబ్బులు కట్టాంమేము సీ సీ కెమెరాలు పెట్టాము పోలీసులు ఎక్కడ ఏ డ్యూటీ చేశారు చూశాము ప్రజలు బారికేడ్ లు తన్నుకొని వచ్చి ఇబ్బందులకు గురి చేశారు అంటే పోలీసుల వైఫల్యం చూడవచ్చు రైతులు మాకు బ్రహ్మాండంగా సపోర్ట్ చేశారు. వారికీ కృతజ్ఞతలు పొంగులేటి, సీతక్క, జూపల్లి వాళ్ళు కే సీ ఆర్ గారి సభ పూర్తి అయ్యి 5 నిమిషాలు కాకముందే ప్రెస్ మీట్ పెట్టారు సిగ్గుండాలి మేము పార్టీ పుట్టిన రోజు సభ పెట్టుకుంటే దానిలో కూడా వ్యతిరేకం మాట్లాడటం సిగ్గ ఉండాలిభవిష్యత్తు లో మీ పరిస్థితి ఏంటో తెలుసుకోండి ఒక మంత్రి అంటాడు మేము కుట్ర చేస్తే అంత జనాభా వస్తారా అని జనాలు రాలేదు అని మరొకరు అన్నారు వారిలో వారికే పొంతన లేదు రైతుల అనుమతి తీసుకున్న సభ కు సంబందించిన 1210 ఎకరాల భూమిలో మీ హొర్డింగ్ లు పెట్టడం సిగ్గ శరం ఉండాలి సభ విషయం లో అధికారులకు ఫోన్ లు చేసి హుకుం జారీ చేశారు బుద్ధి ఉండాలిఫారెస్ట్ అధికారులకు 200 ఎకరాల్లో చెట్లు కొట్టామని కంప్లైంట్ చేశారు ములుగు రోడ్ వద్ద బస్సుల్లో వెళ్తున్న వారిని ఆర్టీవో వాళ్ళు ఆపి ఎండలో నిల్చోబెట్టారు టోల్ గేట్ ల వద్ద కావాలని ఆపారు కారకులు నాకు దొరకలేదు లేదంటే కొట్టుడే ఉండు మేము ఎక్కడ ఈ విధంగా ఎవరి కి ఇబ్బంది చేయలేదు

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ**

బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సందడి 120 ఎకరాల్లో సభ ఏర్పాటు చేశాము కే సీ ఆర్ సూచనలతో సభను నిర్వహించాం సభ కోసం రైతులు భూములు ఇచ్చారు.ప్రభుత్వం మేము పర్మిషన్ కోసం అప్లై చేసి 10 రోజులు గడిచినా పర్మిషన్ రాలేదు పర్మిషన్ ఇవ్వకుంటే కోర్టు ద్వారా పర్మిషన్ తెచ్చుకున్నాంసభ నిర్వహణలో పోలీసుల సహకారం (200 మంది పోలీసుల కోసం) కోసం కమిషనర్ గారు డబ్బులు కట్టించున్నారుకానీ 200 మంది కూడ పోలీసులు రాలేదుమేము బారికేడ్ లు పెట్టమని చెప్పిన దగ్గర కాకుండా వారు ఎక్కడెక్కడో పెట్టి మమ్ములను ఇబ్బందులకు గురి చేశారుసాధారణంగా ఆర్టీవో వాళ్ళు ఆదివారం డ్యూటీ చేయరు కానీ నిన్న ఆదివారం అయినా రోడ్డు పైకి వచ్చి డ్యూటీ చేశారు వరంగల్ లో భూపాలపల్లి లో ఎన్నడూ లేని విధంగా జాబ్ మేళా బస్సులు పెట్టి భోజనం పెట్టారు మా సభ ను ఫెయిల్ చేయాలనీ కానీ జనం తరలి వచ్చారుకావాలని హసన్ పర్తి వద్ద ట్రాఫిక్ జాం చేస్తే అక్కడి నుండి ప్రజలు నడుచుకుంటూ వచ్చారుకోట్ల మంది చూసే క్రికెట్ కూడా కాదు అనుకొని నిన్న కే సీ ఆర్ గారిని టీ వీ లలో చూశారు విలేకరులకు మీకు భోజనాలు ఏర్పాటు చేసిన కూడా పోలీసులు ఏవి రాకుండా చేశారు సభకు సహకరించి రైతులు భూములు ఇచ్చారు వారికోసం కాలువలు, రోడ్లు అన్ని సెట్ చేసే బాధ్యతమాదే మీ పొలాల గట్లు కూడా మేము చూసుకుంటాం..సతీష్ బాబు గారికి, వారి క్యాడర్ కు ప్రత్యేక ధన్యవాదాలువాలంటీర్ గా పని చేసిన వారికీ, ఇతరులకు అందరికి వ ధన్యవాదములు కే సీ ఆర్ గారి మీద ప్రేమను ఈ విధంగా చూపించిన అందరికి ధన్యవాదములుఏ ఒక్క పోలీస్ సహకరించకున్న మా కార్యకర్తలు కష్టపడి ఏ ఒక్క ఇబ్బంది లేకుండా పని చేసిన అందరికి ధన్యవాదములు ఇంట్లో ఫంక్షన్ చేసిన కొన్ని పొరపాట్లు జరుగుతాయి ఇక్కడ కూడా కొన్ని పొరపాటు జరిగితే క్షమించాలి.

## దశదిన కర్మ వేడుకలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 28**



హైదరాబాద్ గాంధీ భవన్ లో సీనియర్ ఏబీఎన్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న మోర్తాల నర్సింగరావు గారి తండ్రి మోర్తాల సోమజి దశదిన కర్మ స్టేషన్ ఘనపూర్ మండలం కిస్టగూడెం గ్రామంలో వేడుకలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పంజిలి ఘటించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఝాన్సి రెడ్డి వెంట..పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖులు, గ్రామస్థులు, తదితరులు, ఉన్నారు..

# రజతోత్సవ సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్ 28.**



తెలంగాణ చరిత్రలో నిలిచిపోయేలా ఈ భారీ సభను విజయవంతం చేయడంలో భాగస్వాములైన పార్లమెంట్ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర కి, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కి మరియు ఇల్లందు నియోజక వర్గం నుంచి కార్యకర్తలను, నేతలను తరలించడంలో భాగస్వాములైన BRS పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్ కీ పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామ, మండల అధ్యక్షులు, గ్రామ కమిటీ, మండల కమిటీ వారికి, టౌన్ కమిటీ, వార్డు కమిటీ వారికి, టౌన్ మండల మహిళా విభాగం నేతలకు, యూత్ విభాగం వారికి సోషల్ మీడియా వారియర్స్ కి ప్రతీ ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలుఈ యొక్క భారీ బహిరంగ సభకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించిన ప్రెస్ మిత్రులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి కూడా పేరుపేరునా కృతజ్ఞతలు

# కొనుగోలు చేసిన దాన్యాన్ని వెంటనే తరలించాలి

### పాడి క్లీనర్ ఎలక్ట్రానిక్ మిషన్లు అందుబాటులో ఉంచాలి - జిల్లా కలక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మాచారి, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, మార్కెటింగ్, రవాణా సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కొనుగోలుకు సంబంధించి అనేక సూచనలు చేశారు కొనుగోలు వేగం పెంచాలని, సెంటర్లలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ప్యాడి క్లీనర్ ఎలక్ట్రానిక్ సంబంధిత మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు కేంద్రాల నిర్వహణ రైతులకు సౌకర్యాలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు జిల్లాలో విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు, ఈ సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఎస్ఓ మరియన్న, వ్యవసాయ శాఖ ఏడి ఏ మురళి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా విజయ, నలిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్ మెంట్స్ ఫెసిలిటీ రిజిస్టర్ తప్పని సరి

### క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రూల్స్ పాటించాలి - జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రె ల్ 28:**



జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మేనేజ్మెంట్ డైరెక్టర్లు డాక్టర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం గా ప్రతి ఒక్క ప్రైవేటు మెడికల్ ఫెసిలిటీ రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు, రేడియాలజిస్టులు గైనకాలజిస్టు, మేనేజ్మెంట్ డైరెక్టర్లు, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయుచున్న వైద్యాధికారులకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి యాక్ట్, యం టి పి అక్ట్, సరోగసి అక్ట్ ఆయుష్మాన్ భారత్ లపై నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని, చట్టానికి లోబడి అందరూ పనిచేయాల్సి ఉంటుందని ఈ యొక్క చట్టాలను అతిక్రమించినట్లయితే అపరాధ రుసుములు లేదా క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రకారం గా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వచ్చే నెలలో వైద్య ఆరోగ్య శాఖ నుండి టీములను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ప్రైవేటు మెడికల్ ఫెసిలిటీని ఇన్స్పెక్షన్ చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి అక్ట్ ఎంపీపీ యాక్టిలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్ రాములు, మహబూబాబాద్ జిల్లా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ నాయక్, తొర్రూరు సీనియర్ డివిజన్ సీనియర్ వైద్యులు, డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు,గీత,శారద, ఆశా నూడల్ ఆఫీసర్ సక్కుబాయి, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్హెచ్ఎండి పిఓ నీలోహన, సౌమిత్, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి : జలాల్

### అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తే అధికారులదే బాధ్యత - కక్షపూరితంగా వెన్నెల నగర్ కు అన్యాయం



**తొలిసమయం, కొత్తగూడెం ఏప్రిల్**

మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ఉన్న నిరుపేదలు 807 మందికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 75 గజాల చొప్పున ఇంటి స్థలం ఇచ్చిందని, ఆ లబ్ధిదారులకు ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ పథకం ద్వారా రూ. 5 లక్షలు ఇవ్వాలని "సేవ్ కొత్తగూడెం- సేవ్ మున్సిపాలిటీ" కన్వీనర్ జలాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం లబ్దిదారులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల్లో మాజీ కౌన్సిలర్ల పెత్తనం ఎక్కువైందని, వెన్నెల నగర్ కు చెందిన లబ్ధిదారులకు అన్యాయం చేయాలని కొంతమంది నాయకులు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులకు ఇండ్లు ఇస్తే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏ వార్డులో ఎంతమందికి ఇండ్లు వచ్చాయో సవివరంగా మున్సిపల్ నోటీసు బోర్డులో పెట్టాలని, ఇండ్ల ఎంపికలో మాజీ కౌన్సిలర్ల ప్రాధాన్యత అస్సలు ఉండకూడదని ఆయన అధికారులను కోరారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సైతం లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రామవరం ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వారికి ఎలాంటి హక్కు పత్రాలు లేకపోవడంతో ఇండ్లు మంజూరయ్యే అవకాశం కనబడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం పట్టణంలో సైతం స్థలాలకు అతి తక్కువ మందికి పట్టాలు ఉండడంతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తీవ్ర అన్యాయం జరగనున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే అర్హులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిల్లల కోసం తల్లి ఆరాటం

### కన్న పిల్లల్ని కళ్లారా చూడాలనే ఆవేదన తీరేదెన్నడు - పిల్లల కోసం కలెక్టర్ ను ఆశ్రయించిన తల్లి నగ్మా

**తొలిసమయం, కొత్తగూడెం ఏప్రిల్ 28**




కొత్తగూడెంలో ఉంటున్న పిల్లల్ని చూసేందుకు కోసం 5 నెలలుగా ఆరాట పడుతున్న తల్లి నగ్మా అజ్మేర్ తన పిల్లలను చూడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకుంది. అయితే ఇది పిల్లల సంరక్షణకు సంబంధించిన విషయం కావడంతో హనుమకొండ జిల్లా కలెక్టర్ హనుమకొండ పిల్లల సంరక్షణ శాఖ కార్యాలయానికి ఆమె దరఖాస్తును ఫార్వర్డ్ చేశారు. నగ్మా అజ్మీర్ భర్త అమీర్ అహ్మద్, వారి ముగ్గురు పిల్లలు కొత్తగూడెంలో ఉండటంతో సదరు దరఖాస్తును కొత్తగూడెం బాలరక్ష కార్యాలయానికి పంపించిన నేపథ్యంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, మహిళా సంఘం సభ్యుల సమక్షంలో నజ్మా, అమీర్ అహ్మద్ కు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ సభ్యులు ఎండి సాదిక్ పాషా మీడియాతో మాట్లాడుతూ కొత్తగూడెం శేషగిరి నగర్ కు చెందిననగ్మా అజ్మేర్, అమీర్ అహ్మద్ భార్యాభర్తలని వీరికి ముగ్గురు మగ పిల్లలు ఉన్నారని తెలిపారు. కాగా భార్యా భర్తలు గత ఐదు నెలలుగా విడివిడిగా ఉంటున్న నేపథ్యంలో పిల్లల తల్లి నగ్మా హనుమకొండలో ఉంటుందని, ఈ నేపథ్యంలో తన పిల్లలను చూడాలని ప్రయత్నించగా ఆమె భర్త పిల్లలను చూడనీయడం లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్ కు నజ్మా దరఖాస్తు చేసుకుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ దరఖాస్తును పరిశీలించి పిల్లలకు సంబంధించిన విషయం కావడంతో హన్మకొండ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ శాఖ కార్యాలయానికి దరఖాస్తును ఫార్వార్డ్ చేశారని వివరించారు. అక్కడి అధికారులు దరఖాసుదారు నగ్మా అజ్మేర్ పిల్లలు భర్త భద్రాద్రి జిల్లా కొత్తగూడెంకు చెందినవారు కావడంతో వారు కొత్తగూడెం చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసుకు దరఖాస్తును ఫార్వర్డ్ చేయడంతో నజ్మా ను ఆమె భర్త అమీర్ ను బాల రక్షా భవన్ కు పిలిపించి మహిళా సంఘం సభ్యులు పోలీస్ అధికారులు సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. పిల్లల అభిప్రాయం తీసుకుంటామనివారికి ఎక్కడ రక్షణ, సంరక్షణ సంక్షేమ అభివృద్ధి ఉంటుందో అక్కడ పిల్లలను ఉంచేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుందని సాదిక్ పాషా వివరించారు. ఈ సందర్భంగా నజ్మా మాట్లాడుతూ గత 5 నెలలుగా తాను తన పిల్లలను చూడటానికి ఎన్నోమార్లు ప్రయత్నం చేశానని, తన భర్త పిల్లలను చూడనివ్వడం లేదని దీంతో తాను అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారుల నుండి సరైన స్పందన లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తన పిల్లలను తాను ఒక్కసారి చూడాలని వారితో మాట్లాడే అవకాశం కల్పించాలని అధికారులకు విన్నవించుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## రజతోత్సవ సభ విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

### బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్

**బచ్చన్నపేట ఏప్రిల్ 28 తొలి సమయం న్యూస్**



వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు బి ఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వరంలో ఏర్పాటుచేసిన రజతోత్సవ సభ కు తరలివచ్చిన కార్యకర్తలకు, నాయకులకు, విజయవంతం చేయడానికి కృషిచేసిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ శాఖ అధ్యక్షులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో ఇదే జోరుతో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీ ఎదుర్కొని, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన


**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 28.**



భారత్ స్కౌట్స్ గైడ్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నందు, పెహల్గంలో జరిగిన మారణాహోమానికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించటం జరిగింది. ర్యాలీలో భారత్ స్కౌట్స్ గైడ్స్ జిల్లా సెక్రటరీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ అమాయక మైన పర్యాటకులపై ఉగ్రవాదులదాడులు హేయమైన చర్య అని ప్రపంచ వ్యాప్తంగా వున్న టెర్రరిజాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో స్కౌట్ మాస్టర్ అజిత్, గైడ్స్ కెప్టెన్ శ్రీమతి జ్యోతి 40 మంది మార్గదర్శిని హై స్కూల్ స్కౌట్స్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ శరణాలయంను సజావుగ నడపండి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్




**తొలి సమయం, ఇల్లందు. ఏప్రిల్, 28.**

అశ్వారావుపేట మండలం వినాయకపురం లో ఉన్న పిల్లల ఆశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకుడు ను అడిగి తెలుసుకున్నారు.పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రిజిస్టర్ లు ఆశ్రమం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, సౌచలయాలు ను పరిశీలించారు. ఆశ్రమంను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అశ్వారావుపేట ఎస్.ఐ రామ్మూర్తి పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు జరిగే(కొత్తగూడెం) ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 28.**

జూన్ 9 నుండి జూన్ 14వ తేదీ వరకు చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని సోమవారం దమ్మపేట కోర్ట్ లో న్యాయవాదులతో సమావేశం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ నిర్వహించారు.. ఈ లోక్ అదాలత్ లో బ్యాంకు వారు మరియు చిన్న చిన్న ఆర్థిక సంస్థలు, ప్రతివాదులు అందరు వారి సంబంధిత కోర్టులకు వెళ్లి రాజీ కొరకు ప్రయత్నం చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో దమ్మపేట మేజిస్ట్రేట్ భవాని, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్, న్యాయవాదులు, పోలీస్ వారు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లో పహల్గాం ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలి

### ఉపాధ్యాయ జేఏసీ ఇల్లందు

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 28.**



కాశ్మీర్లోని అనంతనాగు జిల్లాల్లో జరిగిన దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తూ దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని దాడిలో మరణించిన 28 పర్యటకుల వారి ఆత్మకు శాంతి చేకూరాలనిఉపాధ్యాయ జేఏసీ ర్యాలీని స్థానిక పాత బస్టాండ్ నుండి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ చేసి నాయకులు టీపీటీఫ్ రాష్ట్ర మాజీ కౌన్సిలర్ గుమ్మడి సమ్మయ్య గారు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి .జయరాజు గారు, టి పి టి ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి బి .బాలు గారు, టి ఎస్ టి టి ఎఫ్ మండల అధ్యక్షులు . %+%.రాజుగారు, టి జి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి %ూ%.రమేష్గారు , ఏ టి ఎఫ్ మండల అధ్యక్షులు కోదం కృష్ణగారు, ఏ టి ఏ మండల అధ్యక్షులు ఆ.లక్ష్మీనారాయణ గారు, పి ఆర్ టి యు మండల నాయకులు అని ఎ మెల్యాగారు,మాట్లాడుతూ ఇటీవల 22వ తేదీన కాశ్మీర్లోని అనంతనాగ్ జిల్లాలలో పెహల్గాం టూరిస్ట్ ల పై దాడి ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమని అదే భారతీయ తత్వమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వం లోతైన విచారణ జరిపి దోషులను వెంటనే శిక్షించాలని కోరారుఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101